# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–3 4, డిసెంబరు, 2014

హైదరాబాద్ నగరంలోని బంజారా హిల్స్ రోడ్డు నెం.10 లోని ప్రభుత్వ భూమిలో బంజారా, ఆదివాసీల కోసం చెరొక భవన్ నిర్మించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. బంజారా భవన్ పేరుతో బంజారాలకు, కొమురం భీమ్ భవన్ పేరుతో ఆదివాసీలకు ప్రత్యేక భవనాలు నిర్మించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఒక్కో భవనానికి ఒక్కో ఎకరం కేటాయించాలని హైదరాబాద్ కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ రెండు భవనాలతో పాటు ఇప్పటికే ఇందిరాపార్క్ ఎదురుగా ఉన్న 11 ఎకరాల స్థలంలో కళాభవన్‌ను కూడా నిర్మించాలని నిర్ణయించిన నేపథ్యంలో మూడింటికి సంబంధించిన డిజైన్‌లు తయారు చేయడానికి ఆర్కిటెక్ట్‌లను నియమించాలని సాంస్కృతిక శాఖ కార్యదర్శి బిపి.ఆచార్యను ముఖ్యమంత్రి ఆదేశించారు. వరంగల్‌లో కాళోజి కళాక్షేత్రం పనులను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం